కర్నూలు | నంద్యాల
వార్త
9 జనవరి , 2025 గురువారం పేజీలు 4

# నేడు మంత్రి పవన్ కళ్యాణ్ పర్యటన..



**కర్నూలు, జనవరి 08, ప్రభాతవార్త :** ఈ నెల 9వ తేదిన కర్నూలు జిల్లా పర్యటనకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ రానున్నారు. 9 వ తేదీన ఉ.11 గం.లకు గన్నవరం విమానాశ్రయం నుండి బయలుదేరి ఉ.11:45 గం.లకు కర్నూలు విమానాశ్రయం చేరుకుంటారు. ఓర్వకల్లు విమానాశ్రయం నుంచి ఉ.11:50 గం.లకు హెలికాప్టర్ లో బయలుదేరి గణి సోలార్ పార్క్, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు సైట్ ను ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించి మ.12:30 గం.లకు అప్పర్ రిజర్వాయర్ దగ్గర ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ కు చేరుకుంటారు. అప్పర్ రిజర్వాయర్ హెలిప్యాడ్ నుండి రోడ్డు మార్గాన బయలుదేరి మ.12:40 గం.లకు అప్పర్ ఇన్టేక్ వ్యూ పాయింట్ కు చేరుకుంటారు. మ.12:40గం.ల నుండి మ.1:15 గం.ల వరకు ప్రాజెక్ట్ ను పరిశీలించి, మ.1:15 గం.లకు అప్పర్ ఇన్టేక్ వ్యూ పాయింట్ నుండి రోడ్డు మార్గాన బయలుదేరి మ.1:25 గం.లకు పవర్ హౌస్ కు చేరుకుంటారు, అక్కడి నుంచి మ.1:40 గం.లకు రోడ్డు మార్గాన బయలుదేరి మ.1:45 గం.లకు టిఆర్సి వ్యూ పాయింట్ చేరుకుంటారు. మ.2 గం.లకు టిఆర్సి వ్యూ పాయింట్ నుండి రోడ్డు మార్గాన బయలుదేరి మ.2:15గం.లకు వసతి గృహం చేరుకుంటారు. మ.3:30గం.లకు గెస్ట్ హౌస్ నుండి రోడ్డు మార్గాన బయలుదేరి గెస్ట్ హౌస్ బి3 బ్లాక్ చేరుకుంటారు. మ.3:35గం.ల నుండి సా.4:05 గం.ల వరకు సంబంధిత అధికారులు ఉప ముఖ్యమంత్రికి ప్రజెంటేషన్ ద్వారా ప్రాజెక్ట్ వివరాలను వివరిస్తారు. అనంతరం సా.4:05 గం.లకు బి3 బ్లాక్ నుండి అప్పర్ ఇంటెక్ వ్యూ పాయింట్ కు బయలుదేరి సా.4:20గం.లకు అక్కడికి చేరుకుంటారు. సా.4:25 గం.లకు హెలికాప్టర్ ద్వారా బయలుదేరి సా.4:50గం.లకు కర్నూలు విమానాశ్రయం చేరుకుంటారు. సా.4:55 గం.లకు కర్నూలు విమానాశ్రయం నుండి గన్నవరం విమానాశ్రయానికి బయలుదేరి వెళ్తారు.

## ప్లాస్టిక్ రహిత సమాజంలో నిర్మించడంలో ఉపాధ్యాయుల సహకారం ఉండాలి

**- బీసీ ఇందిరారెడ్డి**

**బనగానపల్లె, జనవరి8, ప్రభాతవార్త:** ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించడానికి ఉపాధ్యాయులు తమ వంతు సహకారం అందించి ప్లాస్టిక్ భూతాన్ని అంతమొందించాలని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి బీసీ ఇందిరారెడ్డి ఉపాధ్యాయులను కోరారు. ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.మధుసూదన్‌రావు, జిల్లా అధ్యక్షులు బి.మాధవస్వామి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఏపీటీఎఫ్ డైరీ మరియు క్యాలెండర్‌ను బీసీ ఇందిరారెడ్డి బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీసీ ఇందిరారెడ్డి మాట్లాడుతూ మొక్కలు విపరీతంగా నాటి ప్లాస్టిక్ భూతాన్ని తరిమేస్తే వాతావరణంలో మార్పులు సంభవించి మంచి వర్షాలు కురుస్తాయని, భూగర్భ జలాలు పెరుగుతాయని ఆమె తెలిపారు. ప్లాస్టిక్‌రహిత సమాజం నిర్మించడంలో మా వంతు కృషి చేస్తామని ఏపీటీఎఫ్ నాయకులు, సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్లు వి.సుబ్బరాయుడు, కె.గోవిందనాయక్, జె.వెంకటకృష్ణుడు, కె.రమేష్, యాగంటప్ప, ఎన్.పోలియో నాయక్, ఎస్.ఓబులేసు, వీరన్న, శేఖర్, చాంద్‌బాషా, మహమ్మద్ రఫీ, శ్రీనివాసనాయక్ తదితరులు పాల్గొన్నారు.



# పవిత్రమైన ప్రార్థన మందిరం సందర్శించడం.. హర్షం..!

- ఉమూమి తబ్లిగీ ఇస్తేమాను సందర్శించిన.. మంత్రి, కలెక్టర్, ఎస్పీ, ఎంఎల్ఏ
- ఇంత పెద్ద దైవ కార్యక్రమానికి అన్ని విదాలుగా మౌళిక సదుపాయాలు కల్పించాం..
- రాష్ట్ర మైనార్టీ మంత్రి ఎన్ఎండి ఫరుక్





**ఆత్మకూరు, జనవరి08, ప్రభాతవార్త:** శ్రీశైలం నియోజకవర్గంలోని ఆత్మకూరు పట్టణంలో ఏర్పాటు చేసిన ఉమూమి తబ్లీగి ఇస్తేమా రెండో రోజు సందర్భంగా బుదవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ శాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరుక్, శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజాకుమారి గనియా, జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణాలు ముఖ్య అతిధులుగా హాజరై ఇస్తేమాను సందర్శించారు. అనంతరం అక్కడ సౌకర్యాలు, మౌళిక సదుపాయాలపై అడిగి తెలుసుకున్నారు. అవసరమైన చర్యలు తీసుకునే విదంగా అధికార యంత్రాంగం ముందుండాలని తెలిపారు. అనంతరం మతపెద్దలతో కలసి ప్రార్థనాలో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రార్థన సమయంలో మౌళిక సదుపాయాలు ఉండే విదంగా అధికార యంత్రాంగం ఎప్పకప్పుడు పర్యవేక్షణ చేయాలని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఇంత పెద్ద ప్రార్థన కార్యక్రమాని చేపట్టడం హర్షించదగ విషయమన్నారు. మంగళవారం ప్రారంభమై ఇస్తేమా గురువారం సాయంత్రం ముగుస్తుందన్నారు. ఈ ప్రార్థనాలో ఏఏ ప్రాంతాలకు చెందిన వారు వచ్చారు అనే విషయాలను మత పెద్దలతో తెలుసుకోని వివరించారు. వివిద ప్రాంతాల నుంచి వచ్చిన వారికి సదుపాయాలు కలి ్పంచి, ఏర్పాటు చేసిన ఆరోగ్య కేంద్రంను సందర్శించారు. గురువారం సాయంత్రం ఇస్తేమా ముగిసి పోవడంతో వెళ్లే సమయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రణాళిక బద్దంగా అధికారులు చేపడుతున్నారని జిల్లా కలెక్టర్ రాజాకుమారి మీడియా సమక్షంలో తెలిపారు. శ్రీశైలం నియోజకవర్గంలో పవిత్రమైన ప్రార్థనాలు ఏర్పాటు చేసి నియోజకవర్గంలో అన్ని సామాజిక వర్గాలకు గొప్పగా చాటిచేపే విదంగా ప్రార్థనాలు కొనసాగించడం మంచి శుభపరిణామని శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి చెప్పారు. శాంతి భద్రతాలకు విఘాతం కలిగించకుండా కట్టుదిట్టమైన భద్రత మద్యలో భారీ పోలీసు బందోబస్తూ ఏర్పాటు చేసి ట్రాఫిక నియంత్రణపై గట్టి నిఘా వర్గాలను ఏర్పాటు చేశామనిజిల్లా ఎస్పీ ఆదిరాజ్‌సింగ్ తెలిపారు. ఈ ప్రార్థనాలకు సహకరించిన మంత్రి, జిల్లా కలెక్టర్, ఎంఎల్ఏ, జిల్లా ఎస్పీలకు మత పెద్దలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ అధికారిణి నాగజో ్యతి, ఆత్మకూరు పోలీసు సబ్ డివిజనల్ అధికారి రామాంజి నాయక్, తహశీల్దార్ రత్నరాధిక, మున్సిపల్ కమీషనర్ రమేష్‌బాబు, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారిణి, వివిదశాఖల అధికారులు, మైనార్టీ మత పెద్దలు నూర్‌బేగ్, మోటర్ షఫివుల్లా, కలిముల్లా, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 10న మంత్రి లోకేష్ కర్నూలు జిల్లా పర్యటన



**కర్నూలు, జనవరి 08, ప్రభాతవార్త :** ఈ నెల 10వ తేదిన కర్నూలు జిల్లా పర్యటనకు రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటి, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ మంత్రి నారా లోకేష్ రానున్నారు. కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటి, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ మంత్రి నారా లోకేష్ రా.9 గం.లకు అనతరపురం నుండి రోడ్డు మార్గాన బయలుదేరి రా.11 గం.లకు కర్నూలు రాష్ట్ర ప్రభుత్వ అతిథి గృహం చేరుకొని బస చేస్తారు. 10వ తేది ఉ.9గం.లకు రోడ్డు మార్గాన బయలుదేరి నగరంలోని వలు కళాశాలను పరిశీలిస్తారు. మ.12 గం.ల నుండి మ.1 గం.ల వరకు ఎస్ఎపి గ్రౌండ్స్ చేరుకొని రాష్ట్ర పరిశ్రమల, వాణిజ్యం, ఆహారశుద్ధి శాఖ మంత్రివర్యులు టి.జి.భరత్ కుమార్తె రిసెప్షన్ వేడుకల్లో పాల్గొంటారు. అనంతరం మ.1 గం.లకు ఎస్ఎపి గ్రౌండ్ నుండి రోడ్డు మార్గాన బయలుదేరి మ.1:30 గం.లకు కర్నూలు విమానాశ్రయం నుండి బయలుదేరి వెళ్తారు.

## ముస్లిం మైనార్టీ కాలనీలో నెలకొన్న.. సమస్యలు పరిష్కరిస్తాం..!



**- టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె ఆది కృష్ణమ్మ**

**ఆదోని, జనవరి 8, ప్రభాతవార్త** ముస్లిం మైనార్టీ కాలనీలో నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తామని టిడిపి మాజీ ఇంచార్జ్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె ఆది కృష్ణమ్మ అన్నారు. బుధవారం పట్టణంలోని 40వ వార్డులో ముస్లిం మైనార్టీ కాలనీలో గుడిసె ఆది కృష్ణమ్మ పర్యటించారు. కాలనీలో రోడ్లు,డ్రైనేజీ కాలువలు వేయాలని కాలనీలోని మహిళలు డిమాండ్ చేశారు. మురుగు కాలువలు లేకపోవడంతో ఎక్కడికక్కడ మురుగునీరు ఆగిపోయి ప్రజలు రోగాల బారిన పడుతున్నారని వాపోయారు. అలాగే ఉర్దూ స్కూల్ భవనం,అంగన్‌వాడి సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. స్పందించిన గుడిసె ఆది కృష్ణమ్మ కాలనీలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే పార్థసారథి,మున్సిపల్ కమీషనర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారమయ్యే విధంగా కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు.

## రభిసాగులో రైతన్నలకు..
# ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తాం

- : సిద్దాపుం ఇరిగేషన్ ద్వారా కృష్ణజలాలను విడుదల చేసిన ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి
- : ఆత్మకూరు మండల పరిధిలోని 23వేల ఎకరాలకు సాగునీరు
- : మరో 6వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు ప్రణాళిక సిద్ధం
- : ఇచ్చినమాట నేరవేర్చడం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఘనత





**ఆత్మకూరు, జనవరి08, ప్రభాతవార్త:** రభి సాగులో ప్రతి ఎకరాకు సాగునీరు అందించే లక్ష్యంతో టిడిపి ప్రభుత్వం ముందుకు వెళ్తుందని శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి పేర్కొన్నారు. బుదవారం మండల పరిధిలోని సిద్దాపురం లిఫ్టుఇరిగేషన్ ద్వారా కృష్ణజలాలను నీటిని విడుదల చేశారు. ముందుగా ఇరిగేషన్ అధికారులు ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డిని మర్యాద పూర్వకంగా ఆహ్వానం పలికారు. పేసు-2 పంప్‌హౌస్ దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించి నీటిని విడుదల చేశారు. సిద్దాపురం చెరువు కట్ట మీద నీరు వచ్చే ప్రదేశంలో కృష్ణజలాలకు గంగహారతి ఇచ్చారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ రైతన్నలకు రభిసాగులో సాగునీరు అందించేందుకే లిఫ్టుఇరిగేషన్ పనులు గత టిడిపి ప్రభుత్వం పూర్తి చేశామని గుర్తు చేశారు. వైసిపి ఐదేళ్ల పరిపాలనలో రైతులకు చుక్కనీరు నింపని దాఖలాలు లేవని విమర్శించారు. మోటర్లు మొరాయించి విద్యుత్ తీగలు అంతరాయం ఏర్పడి మరమ్మత్తుల పనులు చేపట్టి రైతన్నలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో సొంత నిధులతో సిద్దాపురం చెరువును లిఫ్టుఇరిగేషన్ ద్వారా నీటిని నింపుకోవడం జరుగుతుందన్నారు. త్వరలోనే పిల్లకాల్వలు అప్రోచ్ కెనాల్స్, రైతులకు కావాల్సిన పంట కాల్వలకు త్వరలోనే రూ.40కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతామని వివరించారు. ముఖ్యంగా మరో 6వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు గత టిడిపి ప్రభుత్వంలో ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఇందిరేశ్వరం, కృష్ణపురం, పిన్నాపురం గ్రామాల రైతులకు మరో రూ.15కోట్లకు పైగా అంచనలు వేసి సిద్దాపురం చెరువు నుంచి కేనాల్స్ ద్వారా సాగునీరు అందించేందుకు ఎన్‌డిఏ ప్రభుత్వం శ్రీకారం చుట్టుబోతుందని అన్నారు. అభివృద్ది చేసి రైతుల కలలో ఆనందం చూడడమే తమ ఆశయమని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కేసి కేనాల్ ఛైర్మన్ బనూ ్నరు రామలింగారెడ్డి, మండల అధ్యక్షుడు శివప్రసాద్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు జెట్టి వేణుగోపాల్, టిడిపి నియోజకవర్గ నాయకులు యుగందర్‌రెడ్డి, రాజేంద్రారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, స్వామిరెడ్డి, ఇందిరేశ్వరం మాజీ మండల ఉపాధ్యక్షుడు పుల్లారెడ్డి, సొంపల్లి వెంకటరావు, షేక్.నబిసాహెబ్, పఠాన్ నాగూర్‌ఖాన్, ఎస్తేరయ్య, ఇరిగేషన్ అధికారులు ఎస్ఈ సుబ్బరాయుడు, ఈఈ శంకర్‌రెడ్డి, డీఈ వెంకటేశ్వర్లు, డీఈ బాబుజి, ఏఈలు శరభరెడ్డి, శివనాయక్, ఉదయ్, ఇలియాజ్, తెలుగు గంగా ఏఈలు, డీఈలు, సబ్‌స్టేషన్ కాం ట్రాక్టర్ పోచా వెంకటరెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి రుణాల మంజూరుకు దరఖాస్తుల ఆహ్వానం

- : అవసరమైన, అర్హత గల వ్యక్తులకు మాత్రమే రుణాలు మంజూరు చేయండి
- : బ్యాంకర్లను సూచించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల, జనవరి 8, ప్రభాతవార్తప్రతినిధి** జిల్లాలోని బీసీ, ఈబీసీ వర్గాలకు చెందిన ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి బ్యాంకర్లను సూచించారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో బీసీల స్వయం సమృద్ధి రుణాల మంజూరుపై బ్యాంకర్లతో సమావేశం నిర్వహించారు. బీసీ కార్పొరేషన్ ఈడీ జాకీర్ హుస్సేన్, ఎల్డిఎం రవీంద్ర కుమార్, యూబీఐ డిప్యూటీ రీజినల్ మేనేజర్ సురేంద్ర గౌడ్, ఎస్బిఐ చీఫ్ మేనేజర్ మనోహర్, బ్యాంక్ ఆఫ్ బరోడా చీఫ్ మేనేజర్ సుందర రాము తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ 2024 25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బిసి, ఈ బీసీ వర్గాలకు వ్యవసాయం, రవాణా, పరిశ్రమలు, ఎలక్ట్రానిక్ సర్వీసులు, చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుని ఆర్థికంగా స్థిరపడేందుకు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు మేరకు రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లను సూచించారు. జిల్లాలో 2156 మంది బీసీలకు 45.84 కోట్ల రూపాయలను వివిధ పథకాల కింద రుణాలను అందించాలన్నారు. అలాగే ఈబీసీ వర్గాల 73 యూనిట్లకు 1.27 కోట్లు , కమ్మ కార్పొరేషన్ క్రింద 15 యూనిట్లకు 26 లక్షలు, రెడ్డి కార్పొరేషన్ కింద 45 యూనిట్లకు 78 లక్షలు, ఆర్యవైశ్య కార్పొరేషన్ ద్వారా 26 యూనిట్లకు 45 లక్షలు, బ్రాహ్మిన్ కార్పొరేషన్ కింద్ 10 యూనిట్లకు 17 లక్షల మేర స్వయం ఉపాధి రుణాలు అందించేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. వీటన్నింటినీ పరిశీలించి అవసరమైన, అర్హత గల వ్యక్తులకు మాత్రమే రుణాలు మంజూరు చేయాలన్నారు. రుణాల మంజూరులో ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా ఖచ్చితమైన లబ్ధిదారులకే మంజూరు చేసేందుకు శ్రద్ధ తీసుకోవాలన్నారు. 21 నుండి 60 సంవత్సరాల లోపు ఉన్న బీసీ వర్గాల వారు రేషన్ కార్డు, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రాలతో ఆన్లైన్లో ఏపీఓబిఎంఎంఎస్ వెబ్సైట్లో ఈనెల16వ తేదీలోగా అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తిచేసి జిల్లాను టాప్ ఫైవ్ లో ఉంచాలన్నారు. లక్ష్యానికి మించి దరఖాస్తులు వస్తే స్క్రూటినీ చేసి అర్హత గల వ్యక్తులకే రుణాల మంజూరుకు చర్యలు తీసుకోవాలన్నారు. మహాశివరాత్రి, ఉగాది బ్రహ్మోత్సవాల సందర్భంగా పాదయాత్ర ద్వారా శ్రీశైలం వెళ్లే భక్తుల దారుల్లో గిరిజనులు చిన్నచిన్న వ్యాపారాలు చేసుకునేందుకు రుణాలు కల్పించాలని కలెక్టర్ బ్యాంకర్లను సూచించారు. గత సంవత్సరం 30 యూనిట్లకు రుణాలు ఇచ్చారని ఈ విడత మరింత ఎక్కువ మందికి రుణాలు కల్పించేందుకు ప్రత్యేక చొరవ చూపాలని బ్యాంకర్లను సూచించారు.

# ఎంపీ చొరవతో..అడవి బిడ్డలకు విద్యుత్ వెలుగులు

**- 45 సంవత్సరాల తరువాత చెంచు గూడెంలలో చీకటిని తరిమిన ఎంపీ డా.బైరెడ్డి శబరి**



**నంద్యాల, జనవరి 8, ప్రభాతవార్తప్రతినిధి** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు వెలుగులు ప్రసాదించేందుకు శ్రీశైలం జలవిద్యుత్ ప్రాజెక్టు నిర్మాణం కోసం శ్రీశైలం బ్యాక్‌వాటర్‌లో ముంపుకు గురై జన్మభూమిపై మమకారంతో ఏట్లో గ్రామాలు మునిగిపోయినా ఏటి ఒడ్డున (కృష్ణానది ఒడ్డున) ఎతైన నల్లమల అరణ్యంలో రోడ్డుమార్గం లేకున్నా చిమ్మచీకటి కమ్ముకున్నా ఏట్లో చేపలు పట్టుకొని వాటిని అమ్మి 1980 నుంచి చీకటి జీవనం కొనసాగిస్తున్న అడవి బిడ్డలకు నంద్యాల ఎంపీ డా.బైరెడ్డి శబరి ఆశాజ్యోతిలా నిలబడ్డారు. నంద్యాల జిల్లాకేంద్రానికి 110 కిలో మీటర్ల దూరం కృష్ణానది ఒడ్డున నల్లమల అరణ్యంలో క్రూర మృగాలు విషసర్పాల మద్య కనీస వసతులు కరువై జీవిస్తున్న అడవి బిడ్డలు (గిరిజన తెగ)చెంచులకు నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి విద్యుత్ వెలుగులు అందించారు. నంద్యాల జిల్లా కొత్తపల్లె మండలంలోని సిద్దేశ ్వరం, జానాలగూడెంకు తారురోడ్డు నిరా ్మణం కోసం కేంద్ర ప్రభుత్వం ద్వారా రూ.4.40 కోట్లు మంజూరు చేయించారు. అడవిలో 7.10 కిలోమీటర్ల దూరం తారురోడ్డు నిర్మాణం, సంగమేశ్వరం నుండి జానాలగూడెం వరకు 11 కిలోమీటర్ల వరకు రోడ్డు వెంట గూడెంలలో అంతర్గతంగా వేసేందుకు 287 విద్యుత్ స్థంబాలు, 4 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరు చెంచుగూడెంలో వీధి దీపాలు ఏర్పాటుకై కేంద్ర ప్రభుత్వం నుండి నంద్యాల ఎంపీ నిధులు మంజూరు చేయించారు. ప్రధాన మంత్రి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం ద్వారా మూడు చెంచు గూడెంలలో విద్యుత్ సరఫరా, గిరిజన ఇళ్ళకు ఉచిత కనెక్షన్, గూడెంలలో అంతర్గత వీధి దీపాల ఏర్పాటుకు మరో కోటి యాభై లక్షల రూపాయలు మంజూరు చేయించారు. జానాల గూడెం వాసులు తిక్కస్వామి, వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రోడ్డు లేక అడవిలో కాలినడకన గ్రామం నుండి ఇతర ప్రాంతాలకు 11 కిలోమీటర్ల ప్రయాణం చేసేవారమని అత్యవసరంగా ఆసుపత్రికి వెళ్లాలంటే బుట్టలు మరపడవల్లో తెలంగాణవైపు సోమశిలకు గానీ ఇటు ఏట్లో ముచ్చుమర్రి కపిలేశ్వరం ఒడ్డుకు వెళ్లి వైద్యం చేయించుకునేవారమని రేషన్ బియ్యం కోసం బుట్టల్లో కపిలేశ్వరం ఒడ్డుకు వెళ్లి డీలర్ వద్ద రేషన్ ఇతర నిత్యావసర వస్తువులు తెచ్చుకునేవారమని వివరిచారు. పలుమార్లు మా కష్టాలు తెలుసుకునేందుకు మా గూడెంకు వచ్చిన మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి మీ చెంచుగూడెంల ప్రజల కష్టాలకు పరిష్కారం లభిస్తుందని చెప్పేవారని బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి కూతురే ఎంపీగా రావడం మా చెంచుగూడెంలకు ప్రధానరహదారి కరెంటు సరఫరాకు ఏకంగా రూ.6 కోట్లు మంజూరు చేయించి కరెంటు పనులు పూర్తి అయ్యాయన్నారు. ఆరు నెలల్లో తారురోడ్డు నిర్మాణం పూర్తి అవుతుందని అధికారులు చెప్పారన్నారు. అయితే మా గూడెం ప్రధాన సమస్యల సాగుభూమి సమస్య అని 40 ఏళ్లుగా ఏట్లో (కృష్ణానదిలో) నీరు తగ్గాక పంటలు సాగుచేసుకొని గ్రామాలను నమ్ముకొని జీవించేవారమని గత వైసీపీ పాలనలో కొందరు స్వార్థపరుల కారణంగా భూములు సాగుచేసుకోకుండా అడ్డుకోవడంతో సాగుభూముల్లో ముళ్ళచెట్లు పెరిగి అడవిలా తయారయ్యాయని వారు అవేదన వ్యక్తం చేశారు. నంద్యాల జిల్ల కలెక్టర్, ఎంపీ బైరెడ్డి శబరి సాగుభూముల సమస ్య పరిష్కారం చేస్తారన్న నమ్మకాన్ని తిక్కస్వామి, వెంకటేశ్వరు ్ల ఆశాభావం వ్యక్తం చేశారు.



## శ్రీమఠంలో శ్రీ రాఘవేంద్రస్వామి..
# అష్టాక్షర హోమం..!

- అష్టాశ్రీర జపం చేసిన భక్తులు
- భక్తులకు పీఠాధిపతి అనుగ్రహ సందేశం
- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు

**మంత్రాలయం, జనవరి 8, ప్రభాతవార్త:** ప్రసిద్ద పుణ ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో బుధవారం శ్రీ రాఘవేంద్రస్వామిఅష్టాక్షక హోమం నిర్వహించారు. శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. కర్ణాటకలోని శిరుగుప్ప పట్టణానికి చెందిన అనేకమంది భక్తులు మంత్రాలయానికి పాదయాత్రగా విచ్చేసి ఈ హోమంలో పాల్గొన్నారు. ఈ హోమంలో భాగంగా కర్ణాటక భక్తులు 26కోట్లసార్లు శ్రీ రాఘవేంద్రస్వామి జపంచేశారు. అనంతరం భక్తులు పీఠాధిపతికి డ్రైఫ్రూట్ ్సతో తులాభారం నిర్వహించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి భక్తులకు అనుగ్రహ సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమానికి తరలివచ్చిన భక్తులను పీఠాధిపతి ఫల, పుష్ప, మంత్రాక్షితలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఏఏఓ మాధవశెట్టి, మేనేజర్ వెంకటేష్‌జోషి, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచారి, అసిస్టె ంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి, విఆర్ఓ వ్యాసరాజాచారి, ద్వారపాలక అనంతస్వామి తదితరులు పాల్గొన్నారు.



## జూటూరు, మిట్టకందాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

-ఏవో ఫణీశ్వర్‌రెడ్డి



**పాములపాడు, జనవరి 8, ప్రభాతవార్త:** పాములపాడు మండలంలోని మిట్టకందాల, జూటూరు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి ఎం పి ఫణీశ్వర్‌రెడ్డి నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు క్రాఫ్ ఇన్సు రెన్సు కట్టుకోవాలని కోరారు. మినుములో తెల్లదోమ, పచ్చదోమ నివారించడానికి పసుపుపచ్చ, తెలుపు, నీలపురంగు బుట్టలను పెట్టుకోవాల్సి ందిగా రైతులకు సూచించారు. పచ్చరొట్టె, జీలుగ, పెసర, మినుము వంటి పంటలు వేసుకొని భూసారం పెంచుకోవాలని రైతులకు సూచించారు. వ్యవసాయ సహకార సంఘం రైతుల ఈకేవైసీని రైతులు త్వరగా పూర్తిచేసుకోవాలన్నారు. అదేవిధంగా ఈపంటల్లో కూడ రైతులు ఈకేవైసీ పూర్తిచేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి దుర్గాచరణ్, గ్రామ వ్యవసాయ సహాయకులు షబ్బీర్‌బాష, గ్రామ ఉద్యాన సహాయకులు స్వాతి, రైతులు పాల్గొన్నారు.

## నాణ్యమైన పురుగుమందులనే అమ్మాలి



**చాగలమర్రి, జనవరి 8, ప్రభాతవార్త:** మండలంలోని ఫెర్టిలైజర్ ్స యజమానులు, దుకాణాదారులు నాణ్యమైన పురుగుమందులను విక్రయించాలని లేదంటే కఠిన చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ, వ్యవసాయ సంచాలకులు రాంమోహన్‌రెడ్డి బుధవారం పట్టణంలోని శ్రీలక్ష్మీపద్మావతి ట్రెడర్స్, శ్రీలక్ష్మీ వెంకటేశ్వర ట్రేడర్స్ దుకాణాల్లో పురుగుమందులను, ఎరువులను తనిఖీ చేశారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ తనిఖీల్లో భాగంగా శ్రీలక్ష్మీవెంకటేశ్వర దుకాణం నందు ఎరువులు, పురుగుమందుల రికార్డులు సరిగా లేనందు వల్ల రూ.1.43 లక్షల విలువైన ఎరువుల అమ్మకాలు నిలుపుదల చేయడం జరిగిందన్నారు. డీలర్లు అందరు తప్పకుండా ఎరువులు, పురుగుమందులకు సంబంధించి బిల్లులు, పుస్తకాలు తప్పనిసరిగా ఉంచుకోవాలన్నారు. రైతులకు మందులు విక్రయించినప్పుడు బిల్లు బుక్కుల్లో బిల్లులు వేయాలని తెలిపారు. లేనియెడల చర్యలు తీసుకుంటామన్నారు. ఈకార్యక్రమంలో ఏవో రంగనేతాజి, దుకాణ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## సస్యరక్షణతో అధికదిగుబడులు



**చాగలమర్రి, జనవరి 8, ప్రభాతవార్త:** రైతులు సమగ్ర సస్యరక్షణతో పంటలు సాగుచేస్తే తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చని జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ, ఆళ్లగడ్డ సహాయ వ్యవసాయ సంచాలకులు రాంమోహన్‌రెడ్డి, ప్రకృతివ్యవసాయ విభాగం డిపిఎం నరేంద్రలు తెలిపారు. బుధవారం మండల కేంద్రమైన చాగలమర్రిలో పొలం పిలుసో ్తదికార్య క్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సస్యరక్షణ చర్యలు చేపడుతూ సమగ్ర పంటల యాజమాన్యం ద్వారా రైతులు తక్కువ పెట్టుబడితో నాణ్యమైన దిగుబడులు సాధించి అధిక ఆదాయం పొందవచ్చన్నారు. రైతులకు సలహాలు, సూచనలు ఇవ్వడమే పొలం పిలుసో ్తంది ముఖ్య ఉద్దేశమన్నారు. పంటలపై పిచికారిచేసే పురుగుమందులను మేలైనవిగా ఎంచుకొని పిచికారి చేసుకోవాలన్నారు. అనంతరం మండల వ్యవసాయ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో ఏవో రంగనేతాజీ, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యోగులకు వెంటనే డిఏ,పిఆర్‌సి ప్రకటించాలి



**నందికొట్కూరు, జనవరి 8, ప్రభాతవార్త:** ఉద్యోగులకు రావలసిన నాలుగు డిఏలను, పిఆర్‌సి వెంటనే ప్రకటించాలని ఏపి ఎన్జీవో సంఘం నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఎన్జీఓ కార్యాలయంలో 2025 సంవత్సరం నూతన క్యాలెండర్‌ను నాయకులు విడుదల చేశారు. అనంతరం ఎన్జీఓ సంఘం అధ్యక్ష కార్యదర్శులు రాముడు, సత్యనారాయణ మాట్లాడుతు అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు తాము అధికారం చేపట్టగానే ఆరు నెలలో పిఆర్‌సి ప్రకటిస్తామని హామీ ఇచ్చారని అయితే అధికారం చేపట్టి ఆరు నెలలు దాటిన ఇంత వరకు ఎలాంటి పిఆర్‌సిపై ఎలాంటి ప్రకటన చేయలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పిఆర్‌సి ఆలస్యం అయితే ఐఆర్ 30 శాతం ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. 2024 జూన్ పిఆర్‌సి రావలసి ఉండగా గత ప్రభుత్వం కాలయాపన చేసి నిర్లక్ష్యం వహించిందని ఇప్పటికైన ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు స్పందించి డిఏలను, పిఆర్‌సిని ప్రకటించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శారద, జబీన్, బిచ్చారెడ్డి, సహాయ కార్యదర్శిలు శ్రీజ, వరలక్ష్మి, వెంకటలత, మాదన్న, ట్రెజరర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నకడుబూరు టిడిపి నాయకులు రామాంజినేయులు మృతి

:- రూ.10వేలు ఆర్థిక సహాయం చేసిన ఎంజి నరసన్న



**పెద్దకడుబూరు, జనవరి 8, ప్రభాతవార్త:** మండల పరిధిలోని చిన్నకడుబూరు గ్రామానికి చెందిన మాజీ విద్యాకమిటీ ఛైర్మన్, టిడిపి నాయకులు డోలు రామాంజినేయులు(46) అనారోగ్యంతో బుధవారం తెల్లవారుజామున మృతిచెందాడు. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు రామాంజినేయులు కొంతకాలంగా అనారోగ్యంతో భాదపడుతున్నాడని మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించగా చికిత్స పొందుతూ కోలుకోలేక మృతిచెందినట్లు తెలిపారు. సమాచారం తెలుసుకున్న టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్‌రెడ్డి, రఘునాథ్‌రెడ్డి, ఈరన్న, మీసేవా అంజినేయులు, ఎంజి నరసన్న, కలగట్ల లక్ష్మన్న రామాంజినేయులు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టిడిపి పార్టీలో మంచి కార్యకర్తను కోల్పోయామని పార్టీ అధికారంలో లేనప్పుడు పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారన్నారు. ఆయన కుటుంబానికి పార్టీ అన్నివిధాలుగా అండగా ఉంటుందన్నారు. గ్రామ టిడిపి అధ్యక్షుడు ఎంజి నరసన్న మట్టి ఖర్చులకు గాను రూ.15వేలు ఆర్థిక సహాయం అందించారు. రామాంజినేయులు కుటుంబాని ్న అన్నివిధాల ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## కురుబ కులస్తులకు ఇచ్చిన ఎస్‌సి సర్టిఫికేట్లు తొలగించాలి



**పత్తికొండ, జనవరి 8, ప్రభాతవార్త:** కురుబ కులస్తులకు ఇచ్చిన ఎస్‌సి సర్టిఫికేట్లు తొలగించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోకని ్వనర్ రాంకొండ ఎస్ వెంకటేశ్వర్లు మాదిగ, జిల్లా నాయకులు బురుజుల పులికొండ మాదిగ, నరసింహులు మాదిగ, ఈశ్వరయ్య మాదిగ, రంగస్వామి మాదిగలు అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ ఆదేశాల మేరకు బుధవారం ఆర్డీఓ భరత్ నాయక్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీఓ 53ను రద్దు చేస్తూ ప్రకటించిన అంశం గురించి రాష్ట్ర ఎమ్మార్పీఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హలిగేరలో రీసర్వేపై రైతులకు అవగాహన



**ఆస్పరి, జనవరి 8, ప్రభాతవార్త:** మండల పరిధిలోని హలిగేర గ్రామంలో భూములు రీసర్వేపై రైతులకు తహశీల్దార్ శివశంకర్ నాయక్, రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ భీమేష్‌లు అవగాహన కల్పించారు. బుధవారం సాయంత్రం భూములు రీసర్వేపై గ్రామంలో ర్యాలీ నిర్వహించి సచివాలయంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో బ్రిటీష్ కాలంలో సర్వే చేశారని అప్పటి నుంచి ఇప్పటివరకు సర్వే జరగలేదన్నారు. ఇందుకు రీసర్వే చేసి ఎవ్వరి హద్దు చూపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వినర్ పరమారెడ్డి, మండల సర్వేయర్ శ్రీనివాసులు, విఆర్‌ఓలు రాజేశ్వరి, వీరేష్, హరినాయక్, బలరాం, రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లు, గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామరైతులు పాల్గొన్నారు.

## డిఎస్పీని సన్మానించిన తెదేపా నాయకులు

**హొళగుంద, జనవరి 8, ప్రభాతవార్త:** ఎస్‌సి, ఎస్‌టి కేసు విచారణ నిమిత్తం బుధవారం హొళగుందకు విచ్చేసిన పత్తికొండ డిఎస్పీ వెంకటరామయ్యను తెదేపా మండల కన్వినర్ తుంబళం తిప్పయ్య, సీనియర్ నాయకులు తోక వెంకటేష్, యువ నాయకులు ఖాదర్‌భాషాలు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. డిఎస్పీని సన్మానించిన వారిలో సిబిఎన్ ఆర్మీ మండల అధ్యక్షుడు ముల్లా మోయిన్, జాకీర్, టిడిపి యువ నాయకులు షాలీ అమన్, ఎల్లార్తి మహేష్‌లు వున్నారు.

## ఘనంగా భూమా వీర నాగిరెడ్డి జయంతి వేడుకలు



**రుద్రవరం, జనవరి 8, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని టిడిపి మండల కన్వీనర్ ఎల్‌వి రంగనాయకులు శెట్టి స్వగృహం నందు మాజీ ఎంపీ దివంగతనేత భూమా వీరనాగిరెడ్డి 61వ జయంతి వేడుకలు బుధవారం అంగరంగవైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా టిడిపి మండల ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం మండల కన్వీనర్ ఎల్ రంగనాయులు మాట్లాడుతూ తిరుగులేని నాయకుడు దివంగత నేత భూమా వీరనాగిరెడ్డి అని ఆయన చేసినసేవలు ప్రజల, నాయకుల, కార్యకర్తల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు గంధం జనార్ధన్‌రెడ్డి, పోలా గురుమూర్తి, అల్లడి చంద్రశేఖర్‌యాదవ్, కొమ్మలపాటి రాజరావు, శ్రీనివాసులు, గాంతి శ్రీను, సురేష్, మజ్జిగ చంద్ర, కొండబోయిన వెంకటరమణ, ఈడిగ నరసింహులు, బాలు, సుబ్బయ్య, మిట్టపల్లె నరసింహుడు, పలువురు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ కుటుంబ పెన్షన్లపై పరిశోధన

-ఎంపీడిఓ



**శిరివెళ్ళ, జనవరి 8, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరుపున రూ.15 పెన్షన్ పొందుతున్నటువంటి కుటుంబ పెన్షన్ దారుల అర్హత, అనర్హత వివరాలు నమోదుచేసుకునేందుకు ఇతర జిల్లా నుండి వైద్యబృందంతో పాటు అధికారులు రాబోతున్నారని ఎంపీడిఓ శివ మల్లేశ్వరప్ప తెలిపారు. ఈసందర ్భంగా ఎంపీడిఓ మాట్లాడుతూ ఫిబ్రవరి 3, 4 తేదిల్లో మండల పరిధిలో అయా గ్రామాల్లో 56 కుటంబాలు లబ్దిపొందుతున్నాయని పేర్కొన్నారు. వికలాంగుల పెన్షన్లు, ఇతర సామాజిక పెన్షన్లపై పరిశోధన తేదిలను ప్రకటించాల్సి ఉందన్నారు.

## శనగపంటలో సస్యరక్షణ చేపట్టండి




**ఉయ్యాలవాడ, జనవరి 8, ప్రభాతవార్త:** ఉయ్యాలవాడ గ్రామంలోని శనగ పంటను బుధవారం అగ్రికల్చర్ ఏవో ఉమా మహేశ్వరీ పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉయ్యాలవాడ మండలంలోని రైతులు ఎక్కువశాతం శనగ పంటను సాగుచేయడం జరుగుతుంది. శనగ పంట అకాల వర్షాలుపడడంతో చేత ఎర్రగా ఏర్పడి తెగుళ్ల వస్తున్నాయన్నారు. ఈతెగుళ్ళనునివారించడానికి వెంటనే ప్రొంక్లిన్ 1 ఎంఎల్, పీర్ ఒక లీటర్ అందులో కోకోమందును కలిపి పిచికారి చేయాలని ఆమె తెలిపారు. శనగ పంట వేయడానికి ముందుగా కొ ్ర, మినుము పంటలను సాగుచేయాలని ఈపైర్లనుసాగుచేయడం ద్వారా రైతులకు ఎక్కువ ఆదాయం వచ్చే అవకాశం ఉందని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో ఏడిఏ సుధాకర్, రైతులు పాల్గొన్నారు.

## అన్‌లైన్ రికార్డుల ద్వారానే రుణాలు రుఇవ్వాలి



**శిరివెళ్ళ, జనవరి 8, ప్రభాతవార్త:** వ్యవసాయం చేస్తు ఆహారధాన్యాలను ఉత్పత్తి చేస్తున్న రైతులకు అన్‌లైన్ రెవిన్యూ రికార్డుల అధారంగా బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలని తహశీల్దార్‌పుష్పకుమారి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని రెవిన్యూ కార్యాలయంలో తహశీల్దార్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, రాష్ట్ర ప్రభుత్వ అదేశాల మేరకు బ్యాంకర్లు, పట్టాదారు పాసుపుస్తకంతో ప్రాధాన్యత లేకుండా రుణాలు మంజూరు చేయాలని ప్రభుత్వం అదేశించినట్లు తెలిపారు. ఈ సంరద ్భంగా శిరివెళ్ళ మండలంలోని అయా బ్యాంకర్లు రైతులను పట్టాదారు పుస్తకంతో పేరుతో బ్యాంకుల వద్దకు తిప్పుకోకుండా అర్హత గల ప్రతిరైతుకు రుణాలు మంజూరుచేసి పొలం పెట్టుబడులకు సహకరించాలని తహశీల్దార్ పుష్పకుమారి సూచించారు.

## సంప్రదాయ పండుగలను విద్యార్థులకు అన్ని విదాలుగా అవగాహన కల్పించాలి

పాఠశాల కరస్పాండెంట్ రాఘవకృష్ణ, శంకుతల

**ఆత్మకూరు, జనవరి08, ప్రభాతవార్త:** సంప్రదాయ పండుగలను విద్యారు ్థలకు అన్ని విదాలుగా అవగాహన కలి ్పంచే విదంగా ముందుంటామని ప్రగతి హైస్కూలు కరస్పాండెంట్ రాఘవకృష్ణ, శంకుతల తెలిపారు. బుదవారం పట్టణంలోని ప్రగతి హైస్కూలులో విద్యార్థులు, చిన్నారులతో వివిద సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా రాఘవకృష్ణ మాట్లాడుతూ చదువుతో పాటు విద్యార్థులలో పండుగల యెక్క విశిష్టత తెలుసుకోని బిన్నత్వంలో ఏకత్వం పాటించాలన్నారు. సంక్రాంతి పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. బోగి పండ్ల కార్యక్రమం నిర్వహించి వీటి ద్వారా పిల్లలకు ఆయుఆరోగ్యాలు లబిస్తాయని తెలిపారు. ఇది రైతులకు ఎంతో ముఖ్యమైన పండుగ అన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు వివిద సంస్కృతిక కార్యక్రమాలు చేపట్టి నృత్య ఆటపాటలతో తెలియజేయడం జరిగిందన్నారు. పండుగను ఘనంగా నిర్వహించుకోవాలంటే గత పది రోజుల నుంచి రంగవలిల ముగ్గులతో సంక్రాంతి వచ్చిందని చెప్పే పండుగే సంక్రాంతి అని కొనియడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రామారావు, సంజీవయ్య, మురళి కృష్ణ, శ్రీధర్, రామసుబ్బయ్య, రజిత, శిరిష, మణి, మేరి, అర్చన, శ్యామలమ్మ, రమణమ్మ, సాయి, శ్రీలక్ష్మి, సహన, శ్రీలక్ష్మి, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీదేవి అమ్మవారికి వెండిచేతి తొడుగులు బహుకరణ



**బండిఆత్మకూరు, జనవరి 8, ప్రభాతవార్త:** మండలంలోని ఏ కోడూరు గ్రామంలో ఉన్న చెన్నకేశవస్వామి దేవాలయంలో లక్ష్మీదేవి అమ్మవారికి బుధవారం మండల అధ్యక్షులు దేరెడ్డి చిన్నసంజీవరెడ్డి ఆయన సోదరుడు పెద్ద సంజీవరెడ్డి అమ్మవారికి కేజిన్నర వెండి తొడుగులు బహుకరించారు. ఈసందర ్భంగా అమ ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి వెండి తొడుగులను దేవదాయ కమిషనర్ మోహన్‌కు అందజేశారు. ఈకార్య క్రమంలో మండల అధ్యక్షులు దేరెడ్డి చిన్నసంజీవరెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొనా ్నరు.

## బ్రహ్మనందాచారికి మహాత్మా జ్యోతిరావు పూలే పురస్కారం



**బనగానపల్లె, జనవరి8, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని పలుకూరు గ్రామానికి చెందిన శ్రీ జేకేఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు జెఎస్ఎస్ బ్రహ్మనందాచారికి విజయవాడ పట్టణంలోని గుణదల చెలిమి సాంస్కృతిక కార్యాలయం నందు సంస్థ అధ్యక్షులు మహాత్మా జ్యోతిరావు పూలే సినిమా దర్శకుడు సుందరరావు బ్రహ్మనందాచారిని ఘనంగా సన్మానించి మహాత్మా జ్యోతిరావు పూలే పురస్కారం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బ్రహ్మనందాచారి మాట్లాడుతూ తనకు పురస్కారం ఇచ్చిన సుందరరావుకు తనకు సహకరించిన వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ పురస్కారం స్ఫూర్తితో అనేక సేవా కార్యక్రమాలు చేస్తానని ఆయన అన్నారు. గత 24 సంవత్సరాల నుంచి ప్రజల విద్య, ఆరోగ్య చైతన్యానికి సంబంధించి 1200 సేవా కార్యక్రమాలు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సినిమా దర్శకుడు పి.ఎం.సుందరరావు, డాక్టర్ కట్టా జోసఫ్, చందు చెలిమి సాంస్కృతిక సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 13న భోగి రోజున ముగ్గుల పోటీలు

**ఆళ్లగడ్డ, జనవరి 8, ప్రభాతవార్త:** శ్రీశ్రీశ్రీ కాళికామాత భక్తులకు విశ్వబ్రహ్మణ సోదర సోదరిమణులకు ఈనెల 13 భోగిరోజున ఉదయం 10 గంటలకు ఆళ్లగడ్డ విశ్వరూపనగర్ శ్రీశ్రీశ్రీ కాళికమాత దేవాలయ అవరణలో మహిళా కమిటీ అధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ అధ్యక్షులు ప్రముఖ శిల్పి దురగడ్డ రవీ ంద్రాచారి తెలిపారు. బుధవారం తమ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మకర సంక్రాంతి ఉత ్సవాల్లో భాగంగా ఈపోటీలు నిర్వహిస్తునానం కావున అసక్తిగల వారు ఈపోటీల్లో పాల్గొనాలని కోరారు. విజేతలకు మొదటి, రెండవ, మూడవ బహుమతులు ఇవ్వాలని నిర్ణయించామన్నారు. అలాగే పోటీల్లో పాల్గొన్న ప్రతిఒక్కరికి కన్సోలేషన్ బహుమతులు ఉంటాయన్నారు. ముగ్గుపొడి, రంగులు ఏవరివి వారు తెచ్చుకోవాలని తెలిపారు. పోటీలో పాల్గొనువారు మహిళా కమిటీ అధ్యక్షురాలుఅనురాధ 9885635043 క్రిష్ణామాచారి 9912729196 నంబర్లకు ఫోన్‌చేసి మీ పేర్లుమోదుచేసుకోవాలని ఆయన తెలిపారు.

## 28 నుండి జూనియర్ నేషనల్ షపక్ తక్రా చాంఫియన్‌షిప్ పోటీలు



**నంద్యాల, జనవరి 8, ప్రభాతవార్త:** నంద్యాలలో జనవరి 28 నుండి ఫిబ్రవరి 2వ తేది వరకు జాతీయ జూనియర్ షెపక్ తక్రా చాంఫియన్‌షిప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు క్రీడాభారతి నిర్వాహకులు తెలిపారు. నంద్యాల పట్టణం రామకృష్ణ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోటీలకుసంబంధించి కరపత్రాలను క్రీడాభారతీ రాష్ట్ర వైస్ ప్రసిడెంట్ డా.రామకృష్ణారెడ్డి నంద్యాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నిమ్మకాల సుధాకర్, షపక్‌తక్రా జాతీయ ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, నందికోట్కూరు క్రీడాభారతీ అధ్యక్షుడు శ్రీదర్‌లు కరపత్రాలు విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ షెపక్ తక్ర జాతీయస్థాయి జూనియర్ పోటీలు నంద్యాలలోని రామకృష్ణ పిజి కళాశాల కాశీరెడ్డి నాయన ఇండోర్ స్టేడియంలో జనవరి 28 నుండి ఫిబ్రవరి 2 వరకు జరుగుతాయన్నారు. షెపక్ తక్ర క్రీడను ప్రాక్టీస్ చేస్తున్న విద్యార్థులు, కోచ్‌లు అందరు ఈవెంట్‌లలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. క్రీడాభారతీ ఆద్వర్యంలో జరుగుతున్న మొట్టమొదటి జాతీయస్థాయి పోటీలను జయప్రదం చేయాలనివారు కోరారు.

## చిన్నారులకు పౌష్టికాహారం నిబంధనల మేరకు ఇవ్వాలి-ఐసిడిఎస్ పిడి నిర్మల

**వెల్దుర్తి, జనవరి8, ప్రభాతవార్త:** చిన్నారులకు పౌష్టికాహారం నిబంధనల మేరకు ఇవ్వాలని ఐసిడిఎస్ పిడి నిర్మల అంగన్‌వాడీ సిబ్బందికి సూచించారు. మండల కేంద్రమైన వెల్దుర్తి ఐసిడిఎస్ కార్యాలయాన్ని బుధవారం ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె రికార్డులు పరిశీలించారు. అనంతర ం ఆమె గర్భిణీలు, చిన్నారుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సొంతభవనాలు లేక అద్దె భవనాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు ఇంకా కొనసాగుతున్నాయనే విషయాలపై ఆరా తీశారు. పౌష్టికాహారాలు సకాలంలో వస్తున్నాయా అని ఐసిడిఎస్ సిడిపిఓ, సూపర్‌వైజర్లను అడిగి తెలుసుకున్నారు. మాతా శిశుమరణాల సంఖ్య తగ్గించడానికి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార ్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ లూక్, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వర్గీయ భూమా నాగిరెడ్డి జయంతి వేడుకలు



**చాగలమర్రి, జనవరి 8, ప్రభాతవార్త:** దివంగత శాసన సభ్యులు, స్వర్గీయ భూమా నాగిరెడ్డి 61వ జన్మదిన వేడుకలను రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎంఎస్ అన్సర్‌బాష అద్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. బుధవారం స్థానిక పాతబస్టాండ్ సమీపంలో ఉన్న టిడిపి కార్యాలయంలో భూమా నాగిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం కేక్ కట్‌చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమా నాగిరెడ్డి జిల్లాలో తిరుగులేని నాయకునిగా ఎదిగి రాష్ట్ర రాజకీయాల్లో చక్రం తిప్పారన్నారు. ఆళ్లగడ్డ నంద్యాల ప్రాంతాల్లోనే కాకుండా నంద్యాల పార్లమెంటు పరిధిలో ఉన్న తాలూకాల్లో కూడ అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఆయన ఆశయాలను ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ, భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డిలు కొనసాగిస్తున్నారన్నారు. భూమా అంటే ఒక ధీమా అనేవిధంగా ఉండేదని ఆయన లేని లోటు ఎన్నటికి తీర్చలేనిదన్నారు. ఈకార్య క్రమంలో జిల్లా మైనార్టీ నాయకులు కొలిమి ఉశేన్‌వలి, 4వ ఎంపిటిసి జట్టి నాగరాజు, నాయకులు హానిఫ్, నూర్ బాషా, రాజేంద్ర, అజీమ్, గఫార్, టైలర్ ఖాదర్, కరిముల్లా, బారిక్ చామల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన పురుగుమందులనే అమ్మాలి



**చాగలమర్రి, జనవరి 8, ప్రభాతవార్త:** మండలంలోని ఫెర్టిలైజర్ ్స యజమానులు, దుకాణాదారులు నాణ్యమైన పురుగుమందులను విక్రయించాలని లేదంటే కఠిన చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ, వ్యవసాయ సంచాలకులు రాంమోహన్‌రెడ్డి బుధవారం పట్టణంలోని శ్రీలక్ష్మీపద్మావతి ట్రెడర్స్, శ్రీలక్ష్మీ వెంకటేశ్వర ట్రేడర్స్ దుకాణాల్లో పురుగుమందులను, ఎరువులను తనిఖీ చేశారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ తనిఖీల్లో భాగంగా శ్రీలక్ష్మీవెంకటేశ్వర దుకాణం నందు ఎరువులు, పురుగుమందుల రికార్డులు సరిగా లేనందు వల్ల రూ.1.43 లక్షల విలువైన ఎరువుల అమ్మకాలు నిలుపుదల చేయడం జరిగిందన్నారు. డీలర్లు అందరు తప్పకుండా ఎరువులు, పురుగుమందులకు సంబంధించి బిల్లులు, పుస్తకాలు తప్పనిసరిగా ఉంచుకోవాలన్నారు. రైతులకు మందులు విక్రయించినప్పుడు బిల్లు బుక్కుల్లో బిల్లులు వేయాలని తెలిపారు. లేనియెడల చర్యలు తీసుకుంటామన్నారు. ఈకార్యక్రమంలో ఏవో రంగనేతాజి, దుకాణ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సుతోనే భూ సమస్యలు పరిష్కారం



**ఆస్పరి, జనవరి 8, ప్రభాతవార్త:** రెవెన్యూ సదస్సులతోనే రైతుల భూసమస్యలు పరిష్కారం జరుగుతాయని రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ భీమేష్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని యాటకల్లు గ్రామ సచివాలయంలో విఆర్‌ఓ గోవిందురాజులు ఆద్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుకు రైతులు అర్జీలతో వస్తున్నారని ఈ సదస్సును రైతులు సద్వినియోగం చేసుకుంటున్నారన్నారు. సదస్సులో 12 అర్జీలు వచ్చాయని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుదమ్మ, ఆర్ఐ రంగస్వామి, మండల సర్వేయర్ శ్రీనివాసులు, విఆర్‌ఓ రామాంజనేయులు, వైసిపి నాయకులు పెద్దిరెడ్డి, సతీష్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు వేశారు..క్యూరింగ్ మరిచారు..!



**పత్తికొండ, జనవరి 8, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పట్టణ, గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తుంటే అధికారులు మాత్రం ప్రభుత్వ లక్ష్యాలను నీరుగారుస్తున్నారని ఈ రోడ్డును చూస్తే అర్థమవుతుంది. పత్తికొండ పట్టణ నడిబొడ్డున పోస్టాఫీసు వద్ద నుండి షాదీఖానా వరకు అధికారులు గత వారం క్రితం సిసిరోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. అయితే రోడ్డు వేసి నాలుగైదురోజులు కావస్తున్నా ఇంతవరకు క్యూరింగ్ చేయకుండ మొద్దునిద్రపోతున్నారు. నూతనంగా వేసిన సిసి రోడ్డుపై మట్టి(క్యూరింగ్ మడి)తో వేసి నీటిని నింపకుండ అధికారులు, కాంట్రాక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారులైన ఏమైన కాంట్రాక్టర్లతో కుమ్మకై నాసిరకంగా రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నారేమననే అనుమానాలు ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. సిసిరోడ్డుకు క్యూరింగ్ లేకపోతే తొందరగా పాడైపోతుందని పట్టణ ప్రజలు మండిపడుతున్నారు. పర్యవేక్షించాల్సిన క్యాలిటీ కంట్రోల్, విజిలెన్స్ అధికారులు కూడా కన్నెత్తి చూడకపోవడంతో అధికారులు, కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా వ్యహరిస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. మండలంలో ఎక్కడైనా సిసిరోడ్డు, డ్రైనేజీ కాలువలు వేస్తే అధికారుల పర్యవేక్షణ కరువైందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రత్యేక నిఘా ఉంచి నాసిరకంగా రోడ్లు వేసే కాంట్రాక్టర్ల లైసెన్స్ రద్దు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# తూకం డీలర్లకు.. శఠగోపం..!

- బస్తాను తూకం వేయకుండానే నేరుగా ఎగుమతి
- తెలిసి పట్టించుకోని అధికారులు
- తరుగు బియ్యం చేరేదెవరికో
- నిగ్గు తేల్చాల్సింది సివిల్ సప్లయ్ శాఖనే
- అయితే వీటన్నింటికి రెగ్యులర్ గోడౌన్ అధికారి లేకపోవడమే ఒక కారణమా
- దీని వల్లే గతంలో ఉండే గోడౌన్ అధికారి బదిలీ అయ్యారా..?



**ఆలూరు రూరల్, జనవరి8, ప్రభాతవార్త:**
పౌరసరఫరాల గోదాములో తూకం తప్పుతోంది. ఎంఎల్ఎస్ పాయింట్లల నుంచి డీలర్లకు చేరవేసే బియ్యాన్ని తూకం వేయకుండా నేరుగా లారీల్లో తరలిస్తూ అధికారులు డీలర్లకు శఠగోపం పెడుతున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. వంద క్వింటాల్లో ఒక క్వింటా వరకు తూకం శఠగోపం పెడుతున్నట్లు తెలిసింది. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్‌షాప్‌లకు చేరే బియ్యాన్ని ఎక్కడ అక్రమాలకు తావివ్వకుండా పకడ్బందీగా లబ్దిదారులకు పంపిణీ చేయడానికి కూటమి ప్రభుత్వం క్షేత్రస్థాయిలో సమూల మార్పులకు శ్రీకారం చూడుతున్నారు. అయితే ఆలూరులో అలాంటివి ఏమి వర్తించవు. అయితే వీటన్నింటికి కారణం గోదాముకు రెగ్యులర్ అధికారి లేకపోవడమేనని చెప్పుకోవచ్చు. దీన్ని అదునుగా తీసుకుని గోదాములో దింపుకోకుండా నేరుగా వచ్చిన బియ్యం లారీలను డీలర్లకు మరో లారీలో పంపిస్తుండడంతో డీలర్లకు బియ్యం తరుగు వస్తున్నాయి. గోదాములో దిగుమతి చేసుకుని బయోమెట్రిక్ విధానంలో డీలర్‌తో వేలిముద్ర తీసుకుని సదరు రేషన్ షాప్‌లకు అందాల్సి న రేషన్ బియ్యాన్ని తూకం వేసి లారీల ద్వారా డీలర్లకు తరలించాల్సి ఉంది. అయితే ఇవన్నీ ఆలూరు మండలానికి మాత్రం వర్తించవు. దీన్నంతటికి కారణం గోదాముకు రెగ్యులర్ అధికారిలేకపోవడమేనని కొంత మంది ఆరోపిస్తున్నారు. రేషన్‌షాపుల్లో నాణ్యమైన బియ్యాన్ని లబ్దిదారులకు పంపిణీ చేయాలని బృహత్తర లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తూ దానితోపాటు చక్కెర, కందిబేడలతోపాటు జొన్నలు లేదా రాగులు ఇవ్వాల్సి ఉంది. అయితే అలాంటి ఏమి ఇవ్వడంలేదని కొంత మంది లబ్దిదారులు తెలుపుతున్నారు. అయితే కొంత మంది రేషన్ డీలర్లు తూకాలు వేయకుండా మాకు గోదాము నుంచి వస్తుండడంతో తూకాలు తక్కువగా వస్తున్నాయని కొంత మంది డీలర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇదంతా ఒక ఎత్తయితే డీలర్లు మరియు అధికారులు కలిసి లబ్దిదారులకు శఠగోపం పెడుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే కార్డుదారుడికి ఇచ్చే ఒక కేజి కందిబేడలు, అర్థ కేజి చక్కెరకు ప్రభుత్వ ధర ప్రకారం రూ.84లు తీసుకోవాల్సి ఉండగా రూ.100లు వసూళ్లు చేస్తూ లబ్దిదారులను మోసం చేస్తున్నారని ఆలూరు 3వ వార్డుమెంబర్ గౌడప్ప ఆరోపిస్తున్నారు. డీలర్లు, అధికారుల మధ్య ప్రజలు నలిగిపోతున్నారని ఇప్పటికైనా ఉన్నతాధికారులు, మండల అధికారులు స్పందించి లబ్దిదారులకు మేలు చేకూర్చాలని ప్రజలు కోరుతున్నారు.



# రాష్ట్ర మంత్రి బీసీ దంపతుల ఆధ్వర్యంలో..ముగ్గులు మెహందీ పోటీలు

**- పోటీలను ప్రారంభించి విజేతలకు బహుమతులను ప్రదానం చేసిన బీసీ ఇందిరారెడ్డి**

**బనగానపల్లెరూరల్, జనవరి8, ప్రభాతవార్త:**
రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఆయన సతీమణి, రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ ఛైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డిల ఆధ్వర్యంలో బుధవారం బనగానపల్లె పట్టణంలోని స్థానిక హైస్కూల్ గ్రౌండ్‌లో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ముగ్గుల పోటీలు, మెహందీ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలు పట్టణ ప్రజలను ఎంతగానో అలరించాయి. ముగ్గులు, మెహందీ పోటీలను ప్రారంభించిన బీసీ ఇందిరారెడ్డి కోలాటాలు, హరిదాసులు, సంక్రాంతి లక్ష్మిల వేషాల్లో పిల్లల నృత్యాల మధ్య వేదిక వద్ద నుంచి ఊరేగింపుగా బయలుదేరి గ్రౌండ్‌లో ఏర్పాటుచేసిన భోగి మంటలను వెలిగించి పొంగలి వేడుకలను చేసుకున్నారు. ఈ పోటీల్లో పాల్గొన్న మహిళలు వేసిన ముగ్గులు, పలు డిజైన్‌లతో వేసిన మెహందీ చూపరులను ఆకట్టుకున్నాయి. పోటీల్లో పాల్గొన్న వారి వెంట వచ్చిన సహాయకులు, తిలకించేందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ప్రజలు హైస్కూల్ గ్రౌండ్‌లో ఘనంగా జరిగిన ముందస్తు సంక్రాంతి సంబరాలతో మురిసిపోయారు. ఉదయం ముగ్గుల పోటీలతో ప్రారంభమై సాయంకాలం విజేతలకు బహుమతుల అందజేతతో ఈ కార్యక్రమం ముగిసింది. అక్కడికి వచ్చిన ప్రజలకు, పోటీల్లో పాల్గొన్న మహిళలకు వారి సహాయకులకు భోజన వసతి ఏర్పాటు చేశారు.




## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు..!

- పత్తికొండ డిఎస్పీ వెంకటరామయ్య



**హొళగుంద,జనవరి 8,ప్రభాతవార్త**
ప్రశాంతమైన గ్రామాల్లో ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే అట్టివారిపై కఠిన చర్యలు తప్పవని పత్తికొండ డిఎస్పీ వెంకటరామయ్య హెచ్చరించారు. బుధవారం హొళగుందలోని పోలీస్ స్టేషన్‌ను సందర్శించి స్టేషన్‌లో రికార్డులను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హొళగుందకు చెందిన హరిజన మల్లేష్ అల్లాబకాష్ అనే వ్యక్తి వద్ద దుకాణం,రస్తా విషయంలో గొడవపడడం జరిగిందని దీంతో హరిజన మల్లేష్ అల్లాబకాష్‌పై ఎస్‌సి,ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేయడం జరిగిందని అందులో భాగంగా విచారణకు వచ్చినట్లు డిఎస్పీ తెలిపారు. కోర్టు ఎండోర్స్‌మెంట్ ప్రకారంగా ఎస్‌సి,ఎస్‌టి కేసు నమోదైన స్థలాన్ని పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదికలు పంపడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ బాలనరసింహులు,పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్, విఆర్ఓ తిప్పన్న, మల్లేష్, సర్పంచ్ తనయుడు పంపాపతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దివంగత నేత భూమా నాగిరెడ్డి ఆశయాలు నెరవేరుస్తాం

- ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ



**ఆళ్లగడ్డ, జనవరి 8, ప్రభాతవార్తః**
మాజీ ఎంపీ దివంగత నేత భూమా నాగిరెడ్డి ఆశయాలను నెరవేరుస్తామని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తెలిపారు. బుదవారం భూమా నాగిరెడ్డి 61వ జయంతి సందర్భంగా భూమా ఘాట్‌లో ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ, టిడిపి యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి, భార్గవ్‌రాం, మనవడు భూమా వీరనాగిరెడ్డిలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం భూమా అఖిల ప్రియ మాట్లాడుతూ భూమా నాగిరెడ్డి, భూమా శోభానాగిరెడ్డిలు కార్యకర్తలకు ఎంతో అండగా ఉన్నారన్నారు. భూమా అంటే ఎంతో ధీమాగా అలోచన వచ్చేలా చేశారు. కానీ ఈరోజు అధికారంలోకివచ్చి కార్యకర్తలు అందరు బాగుపడుతున్న సమయంలో వారు మధ్య లేకపోవడం చాల బాధకరం అన్నారు. ఆళ్లగడ్డ ప్రాంతానికి వారు ఏమిచేయాలనుకున్నారో వారి ఆశయాలు మేం నెరవేరుసా ్తమన్నారు. ఆళ్లగడ్డను అభివృద్ధి బాటలో నడిపించి చూపిస్తామని కార్యకర్తలకు అండగా వెన్నంటి ఉంటామని ఆమె తెలిపారు.

## గ్రామీణ బ్యాంకు ఉద్యోగాల్లో సత్తా చాటిన కోచింగ్ సెంటర్

**నంద్యాల, జనవరి 8, ప్రభాతవార్తః**
నంద్యాల జిల్లా కేంద్రంలో ఉన్న శ్రీగురురాఘవే ంద్ర బ్యాకింగ్ కోచింగ్‌సెంటర్ మరోసారి రాష్ట్రస్థాయిలో తన సత్తాను చాటింది. గ్రామీణ బ్యాంకింగ్ రంగంలో 272 ఉద్యోగాలు సాధించి అ గ్రగామిగా నిలిచినట్లు కోచింగ్‌సెంటర్ ఛైర్మన్ డా.పి దస్తగిరిరెడ్డి, డైరెక్టర్ పి మౌలాలిరెడ్డిలు తెలిపారు. ఈసందర ్భంగా కోచింగ్‌సెంటర్‌లో సక్సెస్‌మీట్‌ను ఏర్పాటు చేశారు. గ్రామీణ బ్యాకింగ్ రంగంలో ఉద్యోగాఉలు సాధించిన అభ్యర్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈసందర్భంగా డా.పి దస్తగిరిరెడ్డి, పి మౌలాలిరెడ్డిలు మాట్లాడుతూ 2024లో గ్రామీణ బ్యాంకుల నోటిఫికేషన్ విడుదల అయిన నేపథ్యంలో తమ బ్యాకింగ్ కోచింగ్ సెంటర్ నుండి అభ్యర్థులు ధరకాస్తు చేసుకున్నారని తెలిపారు. వారికి అందించిన అత్యుత్తమ శిక్షణతో ఉద్యోగాలు సాధించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఒకేసారి 272 మంది అభ్యర్థులు ఉద్యోగాలు సాధించడం గురురాఘవేంద్ర కోచింగ్ సెంటర్‌కు ఎంతో గర్వంగా ఉందన్నారు. ఐబిపిఎస్, ఆర్ఆర్‌బి పిఓలో 151, ఐబిపిఎస్ ఆర్ఆర్‌బి క్లర్కులో 121 ఉద్యోగాలు సాధించారని తెలిపారు. ఉద్యోగాలు సాధించినవారిని వారు ప్రత్యేకంగా అభినందించారు. తాము సరళమైన భాషలో బోధిస్తు అభ్యర్థులు ఉద్యోగాలు పొందేలా చూడడమే తమ లక్ష్యమన్నారు. 35 సంవత ్సరాలుగా బ్యాకింగ్ కోచింగ్ సెంటర్ స్థాపించి ఎంతో మంది అభ్యర్థులు ఉద్యోగాలుపొందేలా శిక్షణ ఇచ్చామని వారు తెలిపారు.




# మున్సిపల్ కమిషనర్ పై.. పెట్రోల్ బంక్ యజమాని దాడి..

**: నల్ల బ్యాడ్జీలతో నిరసనకు సిద్ధమైన సిబ్బంది**
**: పుచ్చుకున్న డబ్బులు అడిగా దాడి చేయలేదు..**



**నంద్యాల, జనవరి 8,ప్రభాతవార్తప్రతినిధి**
నంద్యాల పట్టణంలో ఉదయం కమిషనర్ నిరంజన్ రెడ్డి పై పెట్రోలు బంక్ యజమాని దాడి చేశాడని రచ్చ రచ్చగా మారింది. బుధవారం ఉదయం నంద్యాల కమిషనర్ నిరంజన్ రెడ్డి శ్రీనిధి టిఫిన్ సెంటర్ వద్ద ఆగి ఉండగా పెట్రోల్ బంక్ యజమాని అతనిని మాట్లాడాలి కిందకు దిగమని అడగగా అక్కడ మాట మాట పెరిగి ఇద్దరి మధ్య ఘర్షణ వాతావరణము ఏర్పడింది. దీనితో కమిషనర్ పై పెట్రోల్ బంకు యజమాని దాడి చేశాడని నంద్యాల పట్టణం అంతా పాకిపోయింది.. దాడి చేశాడని కమిషనర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. అయితే ఈ విషయంపై దాడి చేశాడని అభియోగం వస్తున్న వెంకటేశ్వర్లను విలేకరులు సంప్రదించగా తాను ఎలాంటి దాడి చేయలేదని మీరు పని చేయలేదు కదా నీకు ఇచ్చిన డబ్బులు వాపసు ఇవ్వమని అడిగానని దీనిపై నాపై అభియోగం మోపుతున్నాడని చెప్పడం జరిగింది. ఇందులో భాగంగా ఆయనను కారు దిగమని అడుగుతుండగా నా సెల్ ఫోన్ కిందకు పడిందని ఇంతలో ఆయన అటెండర్ను నన్ను పక్కకు నెట్టి ఆఫీస్కు రండి మాట్లాడదామని వెళ్లారని చెప్పారు. ముఖ్యంగా తాను పెట్రోలు బంకుల వ్యాపారము చేస్తారని 2002 నుండి తాను ఈ వ్యాపారములో కొనసాగుతున్నానని చెప్పారు. అందులో 2019లో బాగంగా ఒంగోలులో నా కుమారుడి పేరున పెట్రోలు బంకు మంజూరు కావడముతో అక్కడి పని చేస్తున్న వారందరికి డబ్బులు సమర్పించుకున్నాను అ సమయంలో నిరంజన్‌రెడ్డి అక ్కడి పని చేస్తుండగా తనకు డబ్బులు కావాలని సందేశము పంపారని ఫైలుపై సంతకము పెట్టాలంటే రూ 3లక్షలు డిమాండు చేశారు. అయితే తాను అంత ఇచ్చుకోలేని అంటురూ లక్షలు అయన క్వాటర్సులో అందించారు. కానినేటికి అక్కడ పని కాలేదు. అయితే ఇటీవల ఇక్కడ పని చేస్తున్న సమయంలో అందరు అయనకు బోకేలు ఇచ్చి స్వాగతము కలుకగా తాను రూ 50వేలు లంచము కవరులో పట్టి ఇచ్చానని చెప్పారు. ఇక్కడ కూడా పని చెయ్యక పోగా ఒక మీడియా మిత్రుని మంగళవారం మధ్య వ్యర్తింగా పంపగా తనను బోకరు అని అన్నాడటా. అయితే తాను పెట్రోలు వ్యాపారము చేసుకునే పారిశ్రామిక వేత్తను బోకరుకాదన్నారు. దీనికితోడు మంత్రిని కలువమని సలహా ఇచ్చాడని చెప్పారు.దీనితో బుధవారము డబ్బులు ఇవ్వమరని కోరడము జరిగిందని చెప్పారు. మీరు ఇంటి వద్దకు వెళ్లి రాజకీయలు చేశారటా అని ప్రశ్ని ంగా అయనే గిద్దలూరు యంయల ఎ నా కజిన్ బ్రదరే అన్నారు. నా దగ్గర అయనకు లంచము ఇచ్చినట్లు అదారాలు ఉన్నాయి. నేను అయనపై దాడి చేశానని అదారాలు ఉంటే చూపమనండి నేను జైలుకు పోవడానికి సిద్దము అన్నారు. నాపై కేసు ఎలా పెట్టుతారని అన్నారు. అక్కడి దాడి జరిగి ఉంటే సిసి కెమెరాలు ఉన్నాయి కదా వాటిలో ఏమి చూపిస్తే దానికి తాను సిద్దమని చెప్పారు నాడబ్బులు ఇవ్వక పోగా అటు పని చెయ్యక పోయిన చివరికి మీరు ఎవరో నాకు తెలియదని అంటున్నారని వాపోయారు. ఇలాంటి తరుణంతో తమ అదికారిపై దాడి జరిగిందని మున్సుపల్ సిబ్బంది నల్ల బ్యార్జిలు దరి ంచి నిరసనకు సిద్దం కావడము విశేషము .





## హాని కలిగించే వస్తువులు సరఫరా చేస్తే చట్టరీత్యా కఠిన చర్యలు

- ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ జిల్లా అసిస్టెంట్ సూపరింటెండెంట్ రామకృష్ణారెడ్డి
- వివిధ కేసుల్లో పట్టుబడిన కర్ణాటక మద్యం ప్యాకెట్లను ధ్వంసం చేయించిన ఏఎస్పీ
- అక్రమ మద్యం సరఫరాపై ఉక్కుపాదం మోపుతాం ; ఏఎస్పీ



**ఆదోనిలీగల్, జనవరి08, ప్రభాతవార్త;**
నేటి సమాజంలో ప్రజలకు హాని కలిగించే వస్తువులు సరఫరా చేసినా, అమ్మినా అలాంటి వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని కర్నూలు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ రామకృష్ణారెడ్డి అన్నారు. రైల్వే పరిధిలోని వివిధ రైళ్లల్లో పట్టుబడిన కర్ణాటక అక్రమ సారా (టెట్రా) ప్యాకెట్లను బుధవారం ఆదోని రైల్వే ఎస్ఐ కె.గోపాల్ ఆధ్వర్యంలో రైల్వే గూడ్స్ షెడ్ సమీపంలో టెట్రా కర్ణాటక ప్యాకెట్లను ట్రాక్టర్‌తో ధ్వంసం చేయించారు. దాదాపు ఆరు కేసులకు సంబంధించిన 3,865 టెట్రా కర్ణాటక ప్యాకెట్లను ధ్వంసం చేసినట్లు చెప్పారు. అక్రమ ధనార్జనే ధ్యేయంగా పాల్పడితే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. సామాన్య ప్రజల జీవితాలకు హాని కలిగించే విధంగా పాల్పడితే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. పట్టణ పరిధిలోనే గాక డివిజన్, జిల్లా పరిధుల్లో కూడా ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకూడదన్నారు. అక్రమ మద్యం సరఫరాపై ఉక్కుపాదం మోపుతామన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే ఏఎస్ఐ సాయిసర్వేశ్వర, రైల్వే జీఆర్పీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి బీసీ దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు

- భక్తుల సౌకర్యార్థం తాత్కాలిక గుడి నిర్మాణం



**బనగానపల్లెరూరల్, జనవరి8, ప్రభాతవార్త:**
ఈనెల 10వ తేది శుక్రవారం వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఆయన సతీమణి, రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ ఛైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ మేరకు పట్టణంలోని కొండపేటలో గల శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని పునర్నిర్మించేందుకు పాత ఆలయాన్ని పడగొట్టడం జరిగింది. ఈ మేరకు అదే స్థలంలో భక్తుల సౌకర్యార్థం శ్రీ స్వామివారి దర్శన భాగ్యం కల్పించేందుకు మంత్రి బీసీ దంపతులు స్వయంగా దగ్గరుండి తాత్కాలిక ఆలయ నిర్మాణం చేపట్టారు. ఇప్పటికే శ్రీ వెంకటేశ్వరస్వామి తాత్కాలిక ఆలయ ఏర్పాట్లు పూర్తయ్యాయి. కావునా బనగానపల్లె పట్టణంలోని భక్తులు వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామివారిని దర్శించుకోవచ్చున్నారు.

## 12న ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



**ఆళ్లగడ్డ, జనవరి 8, ప్రభాతవార్తః**
ఆళ్లగడ్డ ఎమ్మెల్యేభూమా అఖిల ప్రియ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురష్కరించుకొని ఈనెల 12న ఆదివారం ఉదయం 9 గంటలకు ఆళ్లగడ్డ పట ్టణంలోని మార్కెట్‌యారు ్డలో ముగ్గుల పోటీలు, గాలిపటం ఎగురవేయు పోటీలను నిర్వహిస్తున్నారు. ముగ్గుల పోటీల్లో చుక్కల ముగ్గులకు ప్రాధాన్యత ఉంటుంది. ముగ్గుల పోటీల ప్రైజ్‌లు మొదటి బహుమతి ఫ్రీజ్, రెండవ బహుమతి కూలర్, మూడవ బహుమతి వాషింగ్ మెషిన్, అలాగే గాలిపటం ఎగురవేయు పోటీలకు ప్రైజ్ అమౌంట్ మొదటి బహుమతి రూ.10 వేలు, రెండవ బహుమతి రూ.5 వేలు ఉంటుంది కావునా ఆళ్లగడ్డ తాలూక ప్రజలందరు ఈపోటీల్లో పాల్గొని మీ ప్రతిభను కనబరుచుకోవాలని కోరారు.

## నిమ్మ సాగు పై శిక్షణ కార్యక్రమం




**బనగానపల్లె, జనవరి8, ప్రభాతవార్త:**
బనగానపల్లె పట్టణ శివార్లలోని గుత్తిరోడ్డులో గల యాగంటిపల్లె కృషి విజ్ఞాన కేంద్రం నందు హరిజన ఉపప్రణాళికలో భాగంగా నార్మ్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిమ్మలో మేలైన యాజమాన్య చర్యల పై మూడు రోజుల శిక్షణ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమాన్ని సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ ఇన్‌చార్జ్ రమణయ్య అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా నార్మ్ హైదరాబాద్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బాలకృష్ణ, ఉద్యాన శాస్త్రవేత్త ఆదినారాయణ, సస్యరక్షణ శాస్త్రవేత్త బాలరాజు, భూ విజ్ఞాన శాస్త్రవేత్త రమణయ్యలు మాట్లాడుతూ వ్యవసాయంలో నైపుణ్యాలను పెంచుకొని పెట్టుబడులు తగ్గించుకోవాలని తద్వారా కుటుంబం ఆర్థికంగా బలోపేతం చేసుకోవాలని వారు సూచించారు. చీనీ, నిమ్మ పంటల్లో రైతులు ఎదుర్కొంటున్న వేరుకుళ్లు మరియు పోషక లోపాల నివారణ పై శాస్త్రీయ పద్దతులు అవలంబించుకొని పరిష్కరించుకోవాలన్నారు. నిమ్మలో మన ప్రాంతానికి అనువైన రకాలు చేపట్టాల్సిన నీటి యాజమాన్య పద్దతులు, పూత మరియు పిందె రావడానికి మరియు కొమ్మ కత్తిరింపుల పై యాజమాన్య పద్దతులను వారు వివరించారు. నిమ్మలో వచ్చే చీడపీడలైన గజ్జి తెగులు, వేరుకుళ్లు, రసం పీల్చే పురుగుల సమగ్ర సస్యరక్షణ చర్యల పై వారు అవగాహన కల్పించారు. భూసార ఆధారిత ఎరువుల యాజమాన్యం పై వారు వివరించారు. రైతులు కనీసం మూడు సంవత్సరాలకు ఒకసారి మట్టి పరీక్షలు చేయించుకోవాలని వారు సూచించారు. అనంతరం ప్రస్తుతం పంటల్లో ఎదుర్కొంటున్న సమస్యల పై చర్చా కార్యక్రమం నిర్వహించి తగిన సలహాలు, సూచనలు అందజేశారు. అనంతరం రైతులకు నిమ్మ పంటలో సమగ్ర యాజమాన్యంకై అవసరమైన మందులను శాస్త్రవేత్తలు రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అడ్మినిస్ట్రేటివ్ అధికారి సురేష్ కుమార్, కేవీకే శాస్త్రవేత్త రవిగౌడ్ మరియు ఆళ్లగడ్డ డివిజన్‌లోని మర్రిపల్లె, కోటకందుకూరు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అల్పాహారం పంపిణీ

**వెల్దుర్తి, జనవరి8, ప్రభాతవార్త**
పట్టణంలోని నిరుపేదలకు గంగాధర్ నాయుడు పిల్లలు(చిన్నారులు) బుధవారం అల్పాహారం పంపిణీ చేశారు. చిన్నారి దత్తసాయికుమార్ నాయుడు 4వ వర్ధంతి సందర్భంగా కుటుంబసభ్యులు ఈ సేవాకార్యక్రమం చేశారు. హనుమాన్ సర్కిల్ వద్ద సాధువులకు, పాతబస్టాండ్‌లో నిరుపేదలకు, గ్రామపంచాయతీ కార్మికులకు అల్పాహారాన్ని చిన్నారులు అందించారు. ఈ కార ్యక్రమంలో గంగాధర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# నేను అప్పు ఉంటే.. పేపర్లు తీసుకు వచ్చి చూపండి

**: నోటీసులు ఎవరికి ఇచ్చారు**
**: మీటింగు ఎక్కడ పెట్టారు మీ ఇంట్లోనా?**
**: భూమా విఖ్యాత్ సూటిప్రశ్న?**

**నంద్యాల, జనవరి 8,ప్రభాతవార్తప్రతినిధి**
విజయా డైరీకి తాను కాని తన కుటుంబము గాని ఏదైన అప్పు ఉంటే పేపరు తెచ్చి చూపించాలని భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి డైరీచైర్మన్ యస్‌వి జగన్‌మోహన్‌రెడ్డికి సవాల్ విసిరారు. ఇటీవల భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి చక్రవర్తుల పల్లె పాలడైరీ అధ్యక్షునిగా ఎన్నిక కావడము జరిగింది. దీనితో భూమా ఎన్నిక చెల్లదని ఎన్నికను రద్దు చేయించారు చైర్మన్ యస్‌వి జగనన్‌మోహన్‌రెడ్డి దీనితోభూమా యస్‌వి కుటుంబాల మధ్య మళ్లి రాజకీయ ం వేడి ఎక్కింది,. దీనికి తోడు అళ్లగడ్డ యస్‌వి అస్తులు వివిద కారణాలతో సీజ్ చేశారు. దీనితో రెండు కుటుంబాల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే స్థాయికి చేరుకున్నాయి విబేదాలు అందులో భాగంగనే విఖ్యాత్ ఎన్నికల రద్దు చేయించాడని అరోపిస్తున్నారు. ఇలాంటి తరుణంలో బుదవారము జగత్ విఖ్యాత్‌రెడ్డి నంద్యాలకు చేరుకుని విజాయ డైరీకి చేరుకున్నారు. అక్కడి చైర్మన్ లేక పోవడముతో అదికారులు అంటే మేనేజరు స్థాయి అదికారితో చర్చింగా అయన విఖ్యాత్‌రెడ్డి మాటాలకు చెతులు ఎత్తి వేసినట్లు సమాచారాము తనకు ఏమి తెలియదని అంతా చైర్మన్‌కే తెలుసు అన్నట్లు సమాచారము దీనితో భూమా విఖ్యాత్‌రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ చాగలమర్రి మండలంల చక్రవర్తుల పల్లెఓ విజయాడైరీ కి ఐదు సంవత్సరాలుగా నేను నామినేషన్ వేస్తున్నాను ఇన్ని రోజులు చూపించని బకాయిలు ఈరోజు ఎందుకు చూపిస్తున్నారు ఏదైన బకాయలు ఉంటే పేపరులు తీసుకుని వచ్చి ఎందుకు చూపించలేక పోతున్నాడు అంటు భూమా విఖ్యాత్‌రెడ్డి మండిపడ్డారు. గత ప్రభుత్వంలో వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిని అడ్డుపెట్టుకుని రెండు సంవత్సరాలు ప్రసిడెంట్‌గా లేకున్నా కూడా అదికార యంత్రాంగంను అంతా అడ్డుపెట్టుకుని చైర్మన్ అవడము జరిగింది. ఇవన్నీ నేను బయట పెడతాననే ఉద్దేశ్యంతో ఈ రోజు బకాయి బూచీ చూపిస్తున్నారన్నారు. సొసైటీ రద్దు అవ్వదు మేము కోర్టుకువెళ్లడము జరిగింది. అలాగే నాకు బకాయిలు ఏంటే ఇన్న రోజులు యస్‌వి జగన్‌మోహన్‌రెడ్డి ఏమి చేస్తున్నారు అని భూమామండి పడ్డారు. నాకు మూడు నోటీసులు ఇచ్చారంటున్నారు. ఇచ్చినట్లు ఏదైనా ప్రూఫ్ ఉంటే చూపించండి నేను బకాయి ఉన్నానంటే చక్రవర్థులపల్లె నుంచి రాజీనామా చేయడానికి అయినా రెడీ అన్నారు. కొన్ని రోజుల కింద మీటింగు పెట్టారు. డైరెక్టర్లకు ఎటువంటి ఇన్ఫర్మెషన లేదు. నాకు కూడా ఇటువంటి ఇన్ఫర్మెషన్ ఇవ్వకుండా సభ్యత్వం రద్దు చేశామని చెబుతున్నారు. దీనిపై మేము న్యాయస్థానానికి వెళ్లడం జరిగింది. కచ్చితంగా తీర్పు మా వైపు ఉంటుందన్నారు. డైరెక్టర్లు మీటింగు జరిగితే నంద్యాలేనైనా జరుగాలి లేకుండా కర్నూల్లో అయిని జరుగాలి. ఈ రెండు చోట్ల లేకుండా చైర్మన్ జగన్‌మోహన్‌రెడ్డి ఇంట్లో డైరెక ్టర్ల మీటింగు పెట్టుకోవడము జరిగిందన్నారు. మా తరుపున నలుగురు డైరెక్టర్లు ఉన్న వారికి ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా మీటింగు ఎలా జరిపారు అంటు ప్రశ్నించారు. ఈరోజుపాలడైరీకి వచ్చి యండి గారిని అడుగగానా చేతుల్లో ఏమీ లేదు. అంతా చైర్మన్ అంటు చెత్తులెత్తివేశారని చెప్పారు. విజయాడైరీలో చాలా అవకతవకలు జరుగుతున్నాయి కొంత మంది డైరెక్టర్లకు నేను చెబుతున్నాఈ జగన్‌మోహన్‌రెడ్డి వెనుక ఉన్నవారంతాఈ అవకతవకల్లోభాగం ఉందని అయన అరోపించారు. జగన్‌మోహన్‌రెడ్డిఎంత ఇబ్బంది పడతారో మీరందరూ కూడా అ్త ఇబ్బంది పడతారని విఖ్యాత్‌రెడ్డి అరోపించారు.

